నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**బాలిస్టిక్ క్షిపణి**

స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'బాలిస్టిక్ మిస్సైల్ రక్షణ వ్యవస్థ' రెండో దశ ప్రయోగం విజయవంతమయ్యింది. ఇది 5 వేల కిలోమీటర్ల పరిధి కలిగిన శత్రు దేశ క్షిపణులను ఎదుర్కొం టుంది. ఒడిశాలోని చాందీపూర్‌లో జూలై 24న ఈ ప్రయోగం చేపట్టారు. క్షిపణి రక్షణ వ్యవస్థ పూర్తి సామర్థ్యాలు ప్రదర్శించింది. బాలిస్టిక్ క్షిపణిని పోలిన టార్గెట్ మిస్సైల్‌ను భూమి, సముద్రంపై ఏర్పాటు చేసిన రాడార్లు గుర్తించి, ఇంటర్‌సెప్టార్ వ్యవస్థతో దాన్ని కూల్చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
6 నవంబర్ 2024
పేజీలు 8

# 'లింగ వివక్ష లేదు అందరూ సమానమే' దేన్ని సూచిస్తుంది?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**ఎకానమీ**



**1. కింది సుస్థిరాభివృద్ధి-సదస్సులను కాలక్రమానుసారంగా అమర్చండి?**
ఎ. స్టాక్‌హోం కాన్ఫరెన్స్- స్వీడన్
బి. నైరోబీ కాన్ఫరెన్స్- కెన్యా
సి. మాంట్రియల్ ప్రొటోకాల్- కెనడా
1) ఎ, బి, సి 2) బి, సి, ఎ
3) ఎ, సి, బి 4) బి, ఎ, సి

**2. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్-2021 ప్రకారం అత్యధిక విస్తీర్ణంలో ఉన్న అడవుల రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. మధ్యప్రదేశ్ బి. ఛత్తీస్‌గఢ్
సి. ఒడిశా డి. అరుణాచల్‌ప్రదేశ్
1) ఎ, బి, సి, డి 2) ఎ, డి, సి, బి
3) ఎ, డి, బి, సి 4) ఎ, సి, బి, డి

**3. నీటి కాలుష్యంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కాలక్రమానుసారంగా అమర్చండి?**
ఎ. గంగా కార్యాచరణ ప్రణాళిక
బి. జాతీయ నదీ సంరక్షణ కార్యక్రమం
సి. జాతీయ గంగానది పరీవాహక అథారిటీ
డి. నమామీ గంగే
1) ఎ, సి, బి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, డి, సి, బి 4) ఎ, డి, బి, సి

**4. డబ్ల్యూ డబ్ల్యూ రోస్టో వృద్ధి దశల్లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ప్లవన దశకు చేరిన మొదటి దేశం- బ్రిటన్
బి. సామాజిక వినియోగ దశకు చేరిన మొదటి దేశం- బ్రిటన్
సి. మొత్తం వృద్ధి దశల సంఖ్య- 5
డి. ప్లవన దశలో పొదుపు పెట్టుబడులు 10 శాతం మించి పెరుగుతాయి
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, సి

**5. అసంతులిత వృద్ధి సిద్ధాంతంలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ సిద్ధాంతాన్ని హర్ష్‌మన్ ప్రతిపాదించాడు
బి. ఈ సిద్ధాంతాన్ని వెనుక అనుబంధాలు (Backward Linkages), ముందు అనుబంధాలు (Farward Linkages) గా పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించాడు
సి. ఈ సిద్ధాంతంలో మూడు రకాల పెట్టుబడులను సూచించారు
డి. ఈ సిద్ధాంతంలో దిగుమతి ప్రత్యామ్నాయాల ద్వారా ఎగుమతులను ప్రోత్సహించే వ్యూహాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు అనుసరించాలి
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

**6. కింది సామాజిక భద్రతా పథకాలను ప్రారంభించిన సంవత్సరాలను కాలక్రమానుసారం అమర్చండి?**
ఎ. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన
బి. ఇందిరాగాంధీ జాతీయ వితంతు పింఛన్ పథకం
సి. పీఎం స్వనిధి పథకం
డి. పీఎం శ్రమ యోగి మాన్ ధన్ యోజన
1) ఎ, డి, బి, సి 2) సి, బి, డి, ఎ
3) బి, ఎ, డి, సి 4) డి, సి, ఎ, బి

**7. ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన ప్రాథమిక దృష్టిని కింది ఏ ప్రకటన కచ్చితంగా వివరిస్తుంది?**
1) ఈ పథకం పట్టణ ప్రాంతాల్లోని షెడ్యూల్డ్ కులాల వర్గాలకు ప్రత్యేకంగా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, పారిశుద్ధ్య, మౌలిక సదుపాయాలను అందించడంపై దృష్టి పెడుతుంది
2) ఈ పథక ప్రాథమిక లక్ష్యం మెట్రోపాలిటన్ నగరాల్లోని షెడ్యూల్డ్ కులాల యువతను లక్ష్యంగా చేసుకునే వ్యవస్థాపక కార్యక్రమాలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించడం
3) ఈ పథకం షెడ్యూల్డ్ కులాల ఆధిపత్య గ్రామాల్లో పేదరికాన్ని నిర్మూలించడం ద్వారా నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం, అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది
4) ఈ పథకం ప్రాథమికంగా షెడ్యూల్డ్ కులాల ఆధిపత్య గ్రామాల్లో మతపరమైన సంస్థల నిర్మాణానికి ఆర్థిక సహాయం కేటాయించడం లక్ష్యంగా పెట్టుకుంది

**8. భూ సేకరణ చట్టం-1894లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ చట్టం వచ్చినప్పుడు వర్తించని రాష్ట్రాలు- హైదరాబాద్, మైసూర్, ట్రావెన్‌కోర్
బి. ఈ చట్టంలో పునరావాసం, పునర్‌నిర్మాణ సదుపాయాలు సరిగా లేకపోవడం ప్రధాన సమస్య
సి. దీనిలోని చాలా నిబంధనలకు స్పష్టమైన నిర్వచనం లేదు. కాబట్టి అధిక అధికారాలు భూ సేకరణ అధికారుల విచక్షకు వదిలిపెట్టారు
డి. 1994లో చేసిన సవరణ ద్వారా జమ్మూ కశ్మీర్ మినహా దేశమంతా అమల్లోకి వచ్చింది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) ఎ, సి, డి

**9. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. సూక్ష్మజీవులు, వాటి ఉత్పత్తులను వాడి పర్యావరణ శుభ్రతను చేపట్టడాన్ని (కాలుష్యం) బయోరెమిడియేషన్ అంటారు
బి. హానికర, విష పదార్థాలు ఒక పోషక స్థాయి నుంచి (సాధారణంగా తక్కువ), మరొక పోషక స్థాయిలోకి (సాధారణంగా ఉన్నత స్థాయి) సంచయనం చెందడాన్ని బయోమాగ్నిఫికేషన్ అంటారు
సి. ఒకే రకమైన పరిస్థితుల్లో ఒక ప్రాంతంలో నివసించే అనేక జీవ సముదాయాలు (మొక్కలు, జంతువులు) కలిసి ఏర్పడే సంక్లిష్ట సముదాయాన్ని బయోమ్ అంటారు
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**10. కింది చట్టాలను సంవత్సరాల ఆధారంగా జతపర్చండి?**
ఎ. PESA చట్టం 1. 1996
బి. వన్యప్రాణి సంచరణ (సవరణ) చట్టం 2. 2006
సి. జలకాలుష్య నియంత్రణ చట్టం 3. 1974
డి. జీవ వైవిధ్య చట్టం 4. 2002
1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**11. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు - నీతి ఆయోగ్ నివేదిక-2023-24 ప్రకారం కింది అంశాల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. పేదరిక నిర్మూలనలో అగ్రస్థానంలో గల రాష్ట్రం- తమిళనాడు
బి. ఆరోగ్యం, సంక్షేమంలో అగ్రస్థానంలో గల రాష్ట్రం- గుజరాత్
సి. ఆహార భద్రత ఆకలి నిర్మూలనలో అగ్రస్థానంలో గల రాష్ట్రం- కేరళ
డి. స్త్రీ, పురుష సమానత్వంలో అగ్రస్థానంలో గల రాష్ట్రం- నాగాలాండ్
1) బి, సి, డి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**12. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్- 2021 ప్రకారం అత్యల్ప అటవీ శాతం గల మూడు కేంద్ర పాలిత ప్రాంతాలను గుర్తించండి?**
ఎ. లడఖ్ బి. పుదుచ్చేరి
సి. ఢిల్లీ డి. చండీఘర్
ఇ. లక్షదీవులు
ఎఫ్. అండమాన్ నికోబార్ దీవులు
1) బి, సి, డి 2) ఎ, బి, సి
3) డి, ఇ, ఎఫ్ 4) ఇ, ఎఫ్

**13. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కనిపించని నిరుద్యోగం ఏది?**
ఎ. అల్ప బి. సంఘృష్ట సి. చక్రీయ
డి. రుతు సంబంధ ఇ. ప్రచ్ఛన్న
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి, డి, ఇ
3) బి, సి, ఇ 4) బి, సి

**14. భూ సేకరణ ఆర్డినెన్స్- 2014లో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ ఆర్డినెన్స్‌లో 5 రకాల ప్రాజెక్టులను మినహాయించారు
బి. ప్రభుత్వ-ప్రైవేట్ ప్రాజెక్టుల్లో భూ సేకరణలో ప్రభుత్వ భూములు ఉండే సామాజిక ప్రభావ అంచనా అవసరం
సి. ఈ ఆర్డినెన్స్‌లో గ్రామాల్లో నాలుగు రెట్లు, పట్టణాల్లో రెండు రెంట్లు మార్కెట్ ధరను మించి ఇవ్వాలి
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) బి, సి 4) ఎ, సి

**15. సమాజంలో లింగ వివక్ష లేదు అందరూ సమానమే అనేది దేన్ని సూచిస్తుంది?**
1) పురుష ఆధిపత్య సమాజం
2) మహిళా ఆధిపత్య సమాజం
3) సోషలిస్టిక్ సమాజం
4) సమాజంలో లింగ భేదం లేదు

**16. గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్‌లో నాలుగు అంశాలు ఉన్నాయి. ఈ అంశాలను 2024లో ప్రపంచంలో భారత్ ఏ స్థానంలో ఉన్నదో జతపర్చండి?**

| అంశం | స్థానం |
|---|---|
| ఎ. ఆర్థిక అవకాశాలు, ఆర్థిక భాగస్వామ్యం | 1. 142 |
| బి. విద్య | 2. 112 |
| సి. ఆరోగ్యం, జీవితకాలం | 3. 142 |
| డి. రాజకీయ సాధికారత | 4. 65 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**17. ఆర్థిక వృద్ధి చెందిన దేశాల లక్షణాల్లో సరికానిది గుర్తించండి?**
ఎ. ఇది ప్రధానంగా అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించినది
బి. ఈ దేశాల్లో ప్రభుత్వ విధానాల ద్వారా ఉద్దేశపూర్వకంగా వివిధ మార్పులు చేసి సాధించే దాన్నే ఆర్థిక వృద్ధిగా వర్ణించవచ్చు
సి. ఆదాయం, సంపద మొదలైన వాటి పంపిణీని తెలియజేస్తుంది
డి. ఇది పరిమాణాత్మక మార్పులనే సూచిస్తుంది
1) ఎ, డి 2) ఎ, బి, సి
3) బి, సి 4) సి, డి

**18. మతాలు, జనాభా గణన 2011 ప్రకారం పెరుగుతున్న క్రమంలో దేశంలోని మొత్తం జనాభాలో వారి శాతం ప్రకారం అమర్చండి?**
ఎ. సిక్కులు బి. క్రైస్తవులు
సి. బౌద్ధులు డి. జైనులు
1) డి, సి, ఎ, బి 2) సి, డి, బి, ఎ
3) డి, సి, బి, ఎ 4) బి, ఎ, సి, డి

**19. 2011 జనాభా లెక్కల ప్రకారం 2001-11 దశాబ్దంలో ప్రధాన మత సముదాయాల జనాభా పెరుగుదల రేటుకు సంబంధించిన అంశాలను జతపర్చండి?**
ఎ. సిక్కులు 1. 5.4 శాతం
బి. క్రైస్తవులు 2. 8.4 శాతం
సి. బౌద్ధులు 3. 6.1 శాతం
డి. జైనులు 4. 15.5 శాతం
1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-4, బి-3, సి-1, డి-2
4) ఎ-2, బి-3, సి-4, డి-1

**20. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఇండియాలో నిరుద్యోగ రేటు-3.2 శాతం
బి. పట్టణ నిరుద్యోగ రేటు- 5.1 శాతం
సి. గ్రామీణ నిరుద్యోగ రేటు- 2.5 శాతం
1) ఎ, సి 2) ఎ, బి
3) ఎ, బి, సి 4) బి, సి

**21. ఎన్ఎస్ఓ నివేదిక ప్రకారం 2023-24లో అత్యధిక, అతి తక్కువ నిరుద్యోగ రేటు గల రాష్ట్రాలను గుర్తించండి?**
1) అతి ఎక్కువ మధ్యప్రదేశ్, అతి తక్కువ గోవా
2) అతి ఎక్కువ గోవా, అతి తక్కువ మధ్యప్రదేశ్
3) అతి ఎక్కువ గుజరాత్, అతి తక్కువ కేరళ
4) అతి ఎక్కువ కేరళ, అతి తక్కువ గోవా

**22. కింది వాటిని జతపర్చండి?**

| నూతన రాష్ట్రం | విభజన జరిగిన రాష్ట్రం |
|---|---|
| ఎ. హర్యానా | 1. పంజాబ్ |
| బి. తెలంగాణ | 2. ఆంధ్రప్రదేశ్ |
| సి. ఛత్తీస్‌గఢ్ | 3. మధ్యప్రదేశ్ |
| డి. జార్ఖండ్ | 4. బీహార్ |

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-2, సి-3, డి-1

**23. కింది వాటిలో ప్రధానంగా ఏ రెండు ప్రభావాలు అడవుల వినాశనం వల్ల ఏర్పడతాయి?**
ఎ. వరద ప్రభావ సాంద్రత పెరుగుతుంది
బి. గాలిలో తేమ పెరుగుతుంది
సి. ఉష్ణోగ్రత పెరుగుతుంది
డి. భూసార క్షీణత తగ్గుతుంది
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, సి 4) బి, డి

**24. జనాభా లెక్కలు 2011 ప్రకారం పెరుగుతున్న క్రమంలో దేశంలోని దిగువ వ్యక్తుల సమూహాల అక్షరాస్యత రేట్లను అమర్చండి?**
ఎ. గ్రామీణ పురుషులు
బి. గ్రామీణ మహిళలు
సి. పట్టణ పురుషులు
డి. పట్టణ మహిళలు
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, డి, సి
3) ఎ, సి, డి, బి 4) ఎ, సి, బి, డి

**25. వాతావరణ పొరలను దిగువ నుంచి అత్యధిక ఎత్తుకు అమర్చండి?**
1) ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, మెసో ఆవరణం, థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం
2) ట్రోపో ఆవరణం, ఎక్సో ఆవరణం, మెసో ఆవరణం, థర్మో ఆవరణం, స్ట్రాటో ఆవరణం
3) స్ట్రాటో ఆవరణం, ట్రోపో ఆవరణం, మెసో ఆవరణం, థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం
4) ట్రోపో ఆవరణం, మెసో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఎక్సో ఆవరణం

**26. కింది వాటిలో ఏది వేగవంతమైన అటవీ నిర్మూలనకు ప్రధాన కారకంగా భద్రత వహిస్తాయి?**
1) అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా వేగంగా పెరగడం
2) వ్యవసాయ, మేత భూముల విస్తరణ
3) కోత కలప, దూలాలు, కాగితం, ఇంధనం-కలప, బొగ్గు, అటవీ భూములకు పెరుగుతున్న డిమాండ్
4) పైవన్నీ

**సమాధానాలు**

1-1, 2-3, 3-1, 4-4, 5-2, 6-3, 7-3, 8-1, 9-1, 10-2, 11-3, 12-3, 13-4, 14-4, 15-4, 16-1, 17-3, 18-1, 19-1, 20-3, 21-2, 22-2, 23-2, 24-2, 25-1, 26-4.

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ
9866709280
హైదరాబాద్

